

రీసర్వే పనులు వేగవంతం: జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో రీసర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. గురువారం మధ్యాహ్నం సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధానకార్యదర్శి జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. జెసి మాట్లాడుతూ 134 గ్రామాలకు సంబంధించి మొదటిదశలో రీసర్వే పనులు నిర్వహించామని, మ్యుటేషన్, 22ఎకి సంబంధించిన అభ్యర్ధనలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ప్రత్యేక కార్యదర్శి అన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి- పలమనేరు: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలమనేరులో గురువారం ప్రచారం నిర్వహించారు. డిగ్రీ కళాశాల అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విశేషమైన కషిచేశారని బాలసుబ్రమణ్యం సందర్భంగా తెలియజేశారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పి.బాబురెడ్డి, పట్టభద్రులు ఎమ్మెల్సీగా మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తామని వారికి అండగా ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, రమణ, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపుకు భవిష్యత్ కార్యాచరణ

ప్రణాళికను సిద్ధం చేయండి : కలెక్టర్




ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాలో పచ్చదనం పెంపునకు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అటవీ సంరక్షణ, నిర్వహణ సమావేశం డీఎఫ్ఓ చైతన్య కుమార్‌రెడ్డితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పచ్చదనం పెంపునకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. దీనితోపాటు ఎకో టూరిజంకు అవకాశం ఉన్న చోట్ల చర్యలు చేపట్టాలని నగరవనాలను అభివద్ధి చేయాలని సూచించారు. విద్యుత్ లైన్లతో ఎక్కడ ఏనుగులు చనిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. ఏనుగుల దాడులతో పంట నష్టం, ప్రాణనష్టం జరగకుండా అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పలమనేరు, కుప్పం, పుంగనూరులలో ఏనుగుల దాడుల వలన ఎక్కువ పంట నష్టం జరుగుతున్నదని, దీని నివారణకు అటవీశాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటవీ శాఖ భూముల్లో ఇతర సంబంధిత శాఖ ద్వారా చేపట్టిన పనులు సంబంధించి పంచాయతీరాజ్, ఆర్అండ్ బి, ఇరిగేషన్, టూరిజం శాఖల అధికారులతో డిఎఫ్ఓ సమన్వయ సమావేశం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో అటవీశాఖ, పర్యాటకశాఖ సమన్వయంతో పర్యాటక ప్రాంతాల అభివద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ననియాల, దుర్గమ్మ కొండ, బోయకొండల్లో ఎకో టూరిజం, పలమనేరు, చిత్తూరులలో నగరవనాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అటవీ శాఖపై కలదని, ఈ విషయంలో ప్రతిఅధికారి మరింత బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలో 27శాతం అటవీ ప్రాంతం కలదని, కౌండిన్య వైల్డ్ లైఫ్ సాక్చ్యుయరీ 766.13 చ.కి.మీలు కలదని అన్నారు. జిల్లాలో 31 డిసెంబర్ 2022 నాటికి 123 ఏనుగులు ఉండగా అందులో పలమనేరులో 63, కుప్పంలో 40, పుంగనూరులో 20 కలవని, గతంతో పోలిస్తే ఏనుగుల సంఖ్య జిల్లాలో పెరుగుతున్నాయన్నారు. విద్యుత్ లైన్‌లు తగిలిన సందర్భాలలో ఏనుగులు మతి చెందుతున్నాయని, ఇందుకు ట్రాన్స్‌కో అధికారులు లోలైన్‌లలో వైర్‌లను తొలగించడం, ట్రాన్స్ఫార్మర్‌ల చుట్టూ ఫెన్సింగ్ చేయడం చర్యలు చేపట్టాలని, ట్రాన్స్‌కో అటవీశాఖ సమన్వయంతో పనిచేయడం ద్వారా విద్యుదాఘాతం వల్ల ఏర్పడే ఏనుగుల మరణాలను నివారించవచ్చునని సూచించారు. అలాగే జిల్లాలో ఎకో టూరిజం అభివద్ధికి నగర వనాల అభివద్ధికి చర్యలు చేపడతామని డిఎఫ్ఓ తెలిపారు. సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ సోమశేఖర్, ఆర్‌డిఓ రేణుక, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళికష్ణ, ఏపిఎస్ పిడిసిఎల్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈలు శేషాద్రిరెడ్డి, చలపతి, జిల్లా టూరిజం ఆఫీసర్ రూపేంద్ర నాథ్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రిలిమ్స్ పరీక్ష విధానంపై మాక్ పరీక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్ఐ నియామకాల్లో భాగంగా ప్రిలిమ్స్ పరీక్ష విధానంపై గురువారం 180మంది అభ్యర్థులు రెండవసారి మాక్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థులు అందరు తక్కువ సమయం ఉన్నందున చాలా ఏకాగ్రతతో చదువుకొని వారు అనుకున్న ఉద్యోగానికి అర్హత పొంది ఉన్నత స్థాయికి చేరాలన్నారు. దూరప్రాంతాల యువతీ యువకులకు కోచింగ్ సెంటర్లు కూడా తక్కువ ఉన్నందున వాటిని దష్టిలో ఉంచుకొని ఇందులో భాగంగానే గురువారం చిత్తూరు పట్టణంలోని విసిఆర్ డిగ్రీ కాలేజీలో సుమారు 180మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్స్ మరియు ఎస్ఐ నియామకాలలో భాగామైన మొదటి దశ ప్రిలిమ్స్ పరీక్ష గురించి రెండవ మాక్ పరీక్ష నిర్వహించారు. ఇందులో అభ్యర్థులు అందరూ ఎంతో ఉత్తేజంగా పాల్గొన్నారని తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు చేసే సాధారణ తప్పుల గురించి, ఓఎంఆర్ షీట్‌ని ఎలా ఫిల్ చెయ్యాలనే దాని పై ఎస్ఐలు, సిఐలు పరీక్షాకేంద్రంలో అభ్యర్థులకు అవగాహన కల్పించారు. అభ్యర్థులకు ఎటువంటి సందేహాలున్నా వారికి సహాయ పడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని, అందరు చక్కగా పోటీలలో పాల్గొని అనుకున్న లక్ష్యాలు సాధించాలని కోరారు. అనంతరం అభ్యర్థులు ఈపరీక్షలు నిర్వహించి వారికి ఎంతో సహాయపడుతున్న చిత్తూరు జిల్లా ఎస్పీ, జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, పట్టణ సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాక్ పరీక్షలు రాస్తున్న పోలీస్ అభ్యర్థులు

నాణ్యమైన యంత్రాలు అందించండి

జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ఆధునిక వ్యవసాయ పనిముట్లను రైతులకు సరఫరా చేయాలని భావించడం జరిగిందని, ఇందులో భాగంగా తక్కువ, నాణ్యమైన యంత్రాలను కోట్ చేసిన వారికి అవకాశం కల్పించబడుతుందని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం సాయంత్రం వ్యవసాయ ఆధునిక యంత్ర సామాగ్రిని తయారు చేసే పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయయంత్ర సామగ్రి, వివిధ యంత్రపరికరాలు నాణ్యత, ధరలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంత సామాగ్రి ధరలను జిల్లాస్థాయిలోనే నిర్ణయించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ ధరలను జిల్లా స్థాయిలో నిర్ణయించి కమిషనర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని, అనంతరం అక్కడ నిర్ణయించిన మేరకు యంత్ర సామాగ్రిని సరఫరా చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



కంపెనీల యజమానులతో మాట్లాడుతున్న జేసి

జీవో నెం 1ని సస్పెండ్ చేయడంపై సిపిఎం హర్షం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రహదారులు, కూడళ్ళలో సభలు, ర్యాలీలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 1ని ఈనెల 23వ తేదీ వరకు సస్పెండ్ చేస్తూ రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం పట్ల సిపిఎం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జివో నం.1ను ఉపసంహరించుకోవాలని కోరారు.

గంగినేని పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం

ఆరోగ్యకరమైన జీవనానికి వ్యాయామం అవసరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఆరోగ్యకరమైన జీవనానికి వ్యాయామం ఎంతో అవసరమని, నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంతో పాటు, వ్యాయామం చేసుకోవడానికి అనువైన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.30లక్షల వ్యయంతో గంగినేనిచెరువు పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, చిన్నపిల్లల ఆట వస్తువులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ ఎస్.అముద, నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించడంలో భాగంగా నగరంలోని గంగినేని చెరువు పార్కు, గాంధీ విగ్రహం కూడలి, ఎమ్మెస్సార్ సర్కిల్, కట్టమంచి చెరువు ప్రాంతాలను అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు. గంగినేనిచెరువు పార్కులో పిల్లలు, పెద్దలు కలిసి వ్యాయామం చేసుకోవడానికి వీలుగా ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నారుల్లో శారీరక వికాసానికి తోడ్పడేలా పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంగినేని చెరువులో బోటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు ఓపెన్ జిమ్ యంత్రాలపై కాసేపు వ్యాయామం చేశారు. పార్కులోని ఊయల్లో ఊగారు. స్థానిక కార్పొరేటర్ ఇందు, చల్లముత్తు, కోఆప్షన్ సభ్యులు, కిరణ్ కుమార్, స్థానిక నాయకులు, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.



పార్కులో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ, కమిషనర్, మేయర్

వార్డు సచివాలయాల్లో కంప్లైంట్ బాక్సు ఏర్పాటు

నగర కమిషనర్ అరుణ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని 50 వార్డు సచివాలయాల్లోనూ కంప్లైంట్ బాక్సులు (ఫిర్యాదుల పెట్టి) ఏర్పాటు చేయనున్నట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. సెలవు రోజులు, కార్యాలయ పనివేళల ముగిసిన తర్వాత స్థానిక ప్రజలు సమస్యలను అధికారుల దష్టికి తేవడం కోసం ఈకంప్లైంట్ బాక్సను వినియోగించుకోవచ్చని వివరించారు. ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం, స్పందన కార్యక్రమం నిర్వహణ, పౌరసేవలు, మోడల్ సచివాలయాలు అంశాలపై గురువారం నగరపాలక కార్యాలయంలో వార్డు కార్యదర్శులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాల సంస్థ పరిధిలోని బిఎల్వోలు ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానాన్ని 100శాతం పూర్తి చేయాలన్నారు. ప్రతివార్డు సచివాలయంలోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని, వచ్చిన వినతులను తప్పనిసరిగా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, ఆన్లైన్ చేయాలన్నారు. 'స్పందన' వినతులను నమోదు కోసం ప్రత్యేక రిజిస్టర్ను అందిస్తామని, అందులో నమోదు చేయాలన్నారు. వార్డు సచివాలయాల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, సిటిజన్ సర్వీస్ పై డిస్ప్లే బోర్డులు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో 9,10 వార్డు సచివాలయాలను మోడల్ సచివాలయాలుగా తీర్చిదిద్దుతున్నామని, త్వరలో అన్ని వార్డు సచివాలయాల్లోనూ ఇదే తరహా పనులు పూర్తి చేపడతామన్నారు. వార్డు కార్యదర్శులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తిచేయాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, మెప్మా సీఎంఎం గోపి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదవారికి ఉచిత న్యాయసేవలు : కరుణకుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: క్రిమినల్ కేసులకు సంబంధించి జైల్లో ఉన్న బెయిల్‌పై విడుదలైన ఆర్థిక స్థోమత లేని ముద్దాయిలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను నియమించడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పాత జిల్లాకోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం కార్యాలయంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది సి.భానుశేఖర్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కరుణ్ కుమార్ మాట్లాడుతూ క్రిమినల్ కేసులకు సంబంధించి జైల్లో ఉన్న బెయిల్‌పై విడుదలై ఆర్థిక స్థోమత లేని ముద్దాయిల కోసం గౌరవ సుప్రీంకోర్టు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 6వ తేదీన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాష్టంలో 13 జిల్లాలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సిస్టమును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వివిధ కోర్టులలో న్యాయవత్తిలో అనుభవం కల్గిన ముగ్గురు న్యాయవాదులను జాతీయ లీగల్ న్యాయసేవ అధికార సంస్థ, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారు నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఉచిత న్యాయసహాయ ముఖ్యన్యాయవాదిగా సి.భానుశేఖర్‌రెడ్డి, ఉచిత న్యాయసహాయ అదనపు న్యాయవాదిగా జి.మధుసూదన్, ఉచిత న్యాయసహాయ అసిస్టెంట్ న్యాయవాదిగా సాయి గీతను నియమించడం జరిగిందన్నారు. వీరు జిల్లా కేంద్రంలోని మెజిస్ట్రేట్ కోర్టు, అసిస్టెంట్ సెక్షన్ కోర్టు, జిల్లా కోర్టులోనే వివిధ రకాల క్రిమినల్ కేసుకు సంబంధించి వాదించడం జరుగుతుందని తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కరుణ కుమార్

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో 2022-23 ఆర్థికసంవత్సరానికి రూ.130.39కోట్లతో 1,785 చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7,635 మందికి ఉపాధి కల్పించనున్నట్లు కలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాల పెంపునకు జిల్లా పరిశ్రమల కేంద్రం మరియు ఏపిఐఐసి కషి చేయాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు దిశగా అధికారులు పనిచేయాలన్నారు. సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా డిసెంబర్ 7 నుంచి ఇప్పటివరకు 68దరఖాస్తులు అందగా 36దరఖాస్తులు ఆమోదించారని, 32దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పిఎంఈజిపి) 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా పరిశ్రమల కేంద్రం, ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్‌లకు కేటాయించిన 284 లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. ఇందులో 151 యూనిట్ల గ్రౌండింగ్ కావడం జరిగిందని తెలిపారు. ఎంఎస్ఎంఈలకు ఇన్సెంటివ్స్‌లకు సంబంధించి జిల్లాస్థాయి ప్రీస్క్రుటినరీ కమిటీ సిఫారసుతో డిఐపిసిలో 86 క్లైములకు గానూ రూ.5,82,65,136లు మంజూరుకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో జిడి.నెల్లూరులో ఏపిఐఐసి చిత్తూరు జోన్ కింద రూ.997.52లక్షలతో 38ఎకరాలు పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం విజయవాడలో నిర్వహించనున్న 2023 గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు సంబంధించి పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం చంద్రశేఖర్, ఏపిఐఐసి జెడ్ఎం సోని, డిపార్టుమెంటు ఆఫ్ ఫ్యాక్టరీస్ డిడి రామకష్ణా రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నరేంద్ర, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, ఎల్‌డిఎం శేషగిరి రావు, డిపిఓ లక్ష్మి, జిల్లా సోషల్‌వెల్ఫేర్ శాఖ అధికారి రాజ్యలక్ష్మి, ట్రాన్స్‌కో ఈఈ పద్మనాభం, ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ చిత్తూరు కార్యదర్శి గోవర్ధన్ బాబి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జల్లికట్టుపై బిగిస్తున్న 'పట్టు'

- అల్లితో జల్లికట్టు ప్రారంభం
- పోలీసుల ఆంక్షలు బేఖాతర్
- పల్లెల్లో మొదలైన సంబరాలు





ప్రజాశక్తి- వెదురుకుప్పం:

అల్లి (జల్లికట్టు నిర్వహించే వీధుల్లో ముగ్గపిండితో వేసే హద్దు)లో యువకులు నిలబడి ఎద్దులకు కట్టిన పట్టీలను చేజిక్కించుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. ఓ వైపు న్యాయస్థానాలు పశువలను హించడం చట్టరిత్యా నేరమని చెప్పినా జల్లికట్టుపై పోలీసుల పలు ఆంక్షలు విధించినప్పటికి మండలోని ప్రజలు సంప్రదాయ ఆనవాయితీని ప్రారంభిస్తున్నారు.

మండలంలోని జక్కదొన్న పంచాయతీ, నంబాలపల్లి గ్రామంలో గురువారం జల్లికట్టు నిర్వహణకు రంగం సిద్ధమైంది. సంక్రాంతి పండుగ వచ్చే ముందే గ్రామపెద్దలు జల్లికట్టు నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ నడివీధిలో అల్లిని ఏర్పాటు చేసి ఎద్దులను వదులుతారు. దీనికి ముందే జల్లికట్టులో పాల్గొనే పశువుల కొమ్ములను చెక్కి రంగులు అద్ది, కొయ్యచెక్కతో వివిధ బొమ్మలతో కూడి పట్టీలు (బహుమతులు) కడుతారు. పశువుల యజమానులు రూ.1116లు నుంచి రూ.2016లు వరకు టవళ్లలో చుట్టి కొమ్ములకు కడతారు. వీటిని సొంతం చేసుకోవడానికి యువకులు పశువుల కొమ్ములను పట్టుకుని వాటిని వంచి బహుమతులు సొంతం చేసుకుంటారు.

జల్లికట్టు నిర్వహణలో కాలానుగుణంగా పలు మార్పులు వచ్చాయి. గతంలో అయితే పశువుల పండుగ జనవరి నెల సంక్రాంతి పండగ సమయంలోనే జరుపుకునే వారు. అయితే పది సంవత్సరాలుగా సంక్రాంతి పండుగతో సంబంధం లేకుండా డిసెంబర్ నెల మధ్యలో నుంచి మార్చి వరకు నిర్వహిస్తూ ఉన్నారు. 2022వ సంవత్సరం డిసెంబరు నెల 25వ తేదీన తిరుపతి జిల్లాలోని వడమాలపేట మండలం, బుట్టిరెడ్డికండ్రిగా గ్రామంలో ఈ జల్లికట్టును నిర్వహించారు. 21వ తేదీ పాతశనంబట్ల గ్రామంలో ఈ జల్లికట్టు నిర్వహించారు. అయితే ఈనెల 4వ తేదీన పెనుమూరు మండలంలోని బోంతివంక ఎస్సీకాలనీలోనూ వెదురుకుప్పం మండలం అగ్గిచేన్నుపల్లి పంచాయతీ పొదలగుంట గ్రామంలోనూ జల్లికట్టును పోలీసులు అడ్డుకొని ధ్వంసం చేశారు.

వెదురుకుప్పం మండలంలో 25 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో మాంబేడు పంచాయతీలోని ఎగువ, దిగువ గెరిగిదొన, పచ్చికాపల్లం, పెద్ద, చిన్నపొట్టుచేను, కొమరకుంట, దామర కుప్పం, వెదురుకుప్పం, బ్రాహ్మణపల్లి, కొండక్రిందపల్లె, ఎగువ, దిగువ కనికాపురం, తదితర గ్రామాలలో ప్రతిఏటా ఈజల్లికట్టును నిర్వహిస్తారు.



ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుక



ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలో గురువారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకలు ఆయన అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని సచివాలయాల్లోని సిబ్బందికి, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, పాఠశాలలోని మధ్యాహ్నం భోజన సిబ్బందికి, వాలంటీర్లకు దాదాపు 770మందికి బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కోకన్వీనర్ రామ్మూర్తి, ఎంపీపీ వరలక్ష్మి గోపి, సర్పంచులు భాస్కర్, చంద్రాయన్, అమర్ రాజ్, ఓ.ఎన్.కొత్తూరు సర్పంచ్ దేవప్పనాయుడు, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, ప్రచారకార్యదర్శి వెంకటాచలం, నియోజకవర్గ యువత అధ్యక్షులు రవి పాల్గొన్నారు.

జర్నలిస్టులకు నూతన దుస్తుల పంపిణీ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమాజసేవలో తక్కువ జీతాలతో పనిచేస్తున్న జర్నలిస్టులకు చేయూతను ఇచ్చేలా ఆర్టిసి వైఎస్ఛైర్మెన్ విజయానందరెడ్డి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిత్తూరు జర్నలిస్టులకు సంక్రాంతి కానుకగా నూతన వస్త్రాలను గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అనేక విషయాలను ప్రజలకు తెలిసేలా వెలుగులోకి తీసుకురావడంతో ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను తెలియజేయడంతో పాటు లోపాలను ఎత్తిచూపాలని, మంచిని మంచిగా ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు అన్బు, కార్పొరేటర్ మధు, చిత్తూరు ప్రెస్‌క్లబ్ అభ్యక్షకార్యదర్శులు లోకనాధం, అశోక్‌కుమార్‌లతో పాటు పవన్, మహేష్‌లు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని సన్మానించిన కాజూరు బాలాజీ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా కేంద్రంలోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ మంత్రి అమరనాధరెడ్డిని చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ ఘనంగా తన నివాసంలో సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కాజూరు రాజేష్, మైనార్టీ నాయకులు జాఫర్ ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది



ప్రజాశక్తి- పులిచెర్ల : దాతల సహకారం మారువలేనిదని కల్లూరు సీఐ ఆశీర్వాదం, ఎస్సై రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. కల్లూరుకి చెందిన దాత, విశ్రాంత ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి సుమారు రూ.30వేలు విలువైన సిమెంటు బల్లలను కల్లూరు నాలుగురోడ్ల కూడలిలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసేందుకు అందజేయడంతో గురువారం సీఐ ఆశీర్వాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బల్లలను అందజేసిన దాత రామ్మోహన్ రెడ్డిని సీఐ అభినందించారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక



ప్రజాశక్తి- సోమల: మండలం కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981- 82సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వవిద్యార్థులు అంతా గురువారం పాఠశాల వద్ద చేరి తమకు విద్యాభ్యాసం నేర్పించిన గురువులకు దుశాలవుల కప్పి సన్మానం చేశారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులంతా తాము చదివిన పాఠశాలలో కలుసుకోవడం గురువులకు సన్మానాలు చేయడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు. దాదాపు 60 మందికి పైగా పూర్వవిద్యార్థులు పాల్గొని గురువులను సన్మానించారు.

సమాచార హక్కుచట్టం క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: సమాచార హక్కుచట్టం 2023 కేలెండర్‌ను మండల కేంద్రంలో గురువారం ఆర్‌టిఐ యూనియన్ నేతలతో కలిసి వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డీకే కుమార్, జాతీయ అధ్యక్షులు బండి పట్టాభిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్, సౌత్‌జోన్ ప్రధాన కార్యదర్శి రాజేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు నాగరాజ్, మండల అధ్యక్షులు ధనంజయరెడ్డి, సభ్యులు గజేంద్ర, మోహన్ రావు, నవీన్ కుమార్, సురేఖ, సుధాకర్, లక్ష్మయ్య, దాము, పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం.. స్వామి వివేకానంద



ప్రజాశక్తి- చిత్తూర్అర్బన్: స్వామి వివేకానంద జీవితం ఆదర్శంగా తీసుకొని ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని దేశసమగ్రతకు పాటు పడాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే యువజన దినోత్సవంను డిఆర్‌డిఏ, యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిని వెలిగించి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే స్వామి వివేకానంద ప్రపంచ స్థాయిలో పర్యటించి భారత ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. రామకష్ణ మఠం ద్వారా ఆయన అందించిన సేవలు విలువైనవి అన్నారు. యువత సమాజానికి మంచి చేసేలా స్వామి వివేకానంద ప్రవచనాలను స్ఫూర్తిగా తీసుకొని నడవాలన్నారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని అభివద్ధి పథం వైపు నడిచినపుడే ఆయన ఆదర్శాలను పాటించినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, డిఆర్‌డిఏ పిడి తులసి, నెహ్రూ యువకేంద్రలో కోఆర్డినేటర్ ప్రదీప్‌లు పాల్గొన్నారు. సందర్భంగా పలు పోటీలలో గెలుపొందిన యువతకు ప్రైజులు పంచిపెట్టారు.

ప్రజాశక్తి- పలమనేరు: నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన మహామనిషి స్వామి వివేకానందాన్ని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసీనాధం నాయుడు అన్నారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా స్థానిక కళామందిరంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సరైన మార్గంలో నడవడానికి వివేకానంద సందేశాలు సూక్తులు రచనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సభ్యులు గురుమూర్తి, శివశంకర్‌రెడ్డి, చంద్రశేఖరయ్య, నీలిమ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

పన్ను పెంపును తక్షణం ఉపసంహరించుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో సరకు, ప్రయాణికుల రవాణా వాహనాలపై మోపిన 30శాతం త్రైమాసిక పన్నును తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన డీజిల్ ధరలు పెరగడం, కరోనాతో కోలుకోలేని దెబ్బతినడం వలన రవాణా రంగం కుదేలైందన్నారు. ప్రతి సంవత్సరం టోల్‌గేట్లు రేట్లు 15శాతం పెంచుతున్నారు. కిస్తీలు కట్టలేక, కిరాయిలు రాక, వాహనాలు మెయింటెనెన్స్ పెరిగి లారీ ఓనర్లు దివాళా తీసే స్థితిలో ఉన్నారన్నారు. జీవో నం.21తో రాష్ట్రంలో చలానాలు, జరిమానాలు 3రెట్లు పెరిగాయి. గ్రీన్‌ట్యాక్స్ పేరుతో గతేడాది పెంచిన పన్ను భారానికి వ్యతిరేకంగా యజమానులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. గ్రీన్‌ట్యాక్స్‌ను తగ్గించకపోగా ఇప్పుడు త్రైమాసిక పన్నును 30శాతం పెంచడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లే అన్నారు. దీనివల్ల పరోక్షంగా రూ.200కోట్ల భారం ప్రజలు, వినియోగదారులపై పడుతుందన్నారు. ట్రావెల్స్ బస్సులకు సీటుకు రు.250లు పెంచడమంటే ప్రయాణికులపై భారం వేయడమే అని వ్యాఖ్యానించారు. గ్రీన్ ట్యాక్స్ తగ్గించాలని, త్రైమాసిక పన్ను పెంపుదల ప్రతిపాదనలపై లారీ యజమానుల సంఘం ఆందోళన చేస్తున్నదని, సిపిఎం జిల్లా కమిటీ పూర్తి మద్ధతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. రవాణాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నప్పటి నుంచి ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు విన్నపాలు చేసినా ఫలితం లేదన్నారు. రవాణా రంగంపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ఈరంగాన్ని కాపాడుకోవడం రాష్ట్ర శ్రేయస్సుకు అవసరం అని సిపిఎం భావిస్తున్నట్లు తెలిపారు. రవాణా వాహనాలపై పన్నులు పెంచడమంటే అంతిమంగా ప్రజలపై భారం వేయడమే. డీజిల్, పెట్రోలు ధరలు పెరగడంతో నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఇప్పటికే ప్రజలు సతమతమవుతున్నారు. ఈ ట్యాక్స్ పెంపు మరింత భారం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆసరా, తోడు అంటూ మరోవైపు పన్నులు, ధరలు పెంచడం ప్రజలను దగా చేయడమే అని పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే పెంపుదల చేయనున్న త్రైమాసిక రవాణా పన్ను నోటిఫికేషన్‌ను ఉపసంహరించాలని కోరారు.

యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకే పోటీలు



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: యువతలో క్రీడాస్ఫూర్తి నింపేందుకే క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు మాజీ జడ్పీ చైర్మన్ కుమార్‌రాజా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఎంబి రాజేష్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు గ్రామస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొంది ఆటలో నైపుణ్యత ఘనపరిచి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే ఆటలో మెలకువలు నేర్చుకున్న వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ బహుమతి రూ.10వేలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, వాలీబాల్ మాజీ కోచ్ సుదర్శన నాయుడు, జిల్లా వాలీబాల్ కోశాధికారి మురారి, క్రీడాకారులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని తగ్గువారిపల్లి గ్రామంలో యువజన ఉత్సవాల్లో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు.

వైసీపీతో గ్రామీణ రోడ్లకు మహర్దశ



ప్రజాశక్తి- కార్వేటినగరం: వైఎస్సార్సీపీ ప్రభుత్వంతోనే గ్రామీణ రోడ్లకు మహర్ధశ వచ్చిందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం శెట్టిగుంట ఎస్టీ కాలనీకి ఏర్పాటు చేసిన గ్రావెల్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు వందశాతం పూర్తి అయిందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటుచేసి గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ఒక్క సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులు మండల కేంద్రాలకే పరిమిత మయ్యారని నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిష్కుస్తున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణాలు చేపడుతున్న సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్‌సెంటర్లను వేగవంతంగా నిర్మాణాలు పూర్తిచేసి ఉగాది నాటికి ప్రజల వద్ద పాలన ఉండే విధంగా చూడాలను ఆదేశించారు. ఇందులో భాగంగా కత్తెరపల్లి, ఆళత్తూరు, ఈడిగపల్లి వద్ద నిర్మాణ దశలో ఉన్న సచివాలయాలు, వెల్నెస్ సెంటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ధనంజయవర్మ, సర్పంచ్లు సుందర్రాజ్, సర్వేశ్వర్, ఉపసర్పంచ్ కుప్పయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, పురంధర్, ఢిల్లీ, దామురెడ్డి, ఎంపీడీఓ మోహన మురళీ పలువురు నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో క్రీడాపోటీలు



ప్రజాశక్తి- వెదురుకుప్పం : మూడవ బుల్లెట్‌యూత్ ఆధ్వర్యంలో లాంగ్ జంప్, షాట్‌పుట్, 3కే రన్, 200కెవి రన్నింగ్ రేస్, వంద మీటర్ల రన్నింగ్ రేస్ పోటీలను కార్యనిర్వాహకుల జ్ఞానేంద్‌రెడ్డి, కిరణ్‌యాదవ్, శివ సమక్షంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వెదురుకుప్పం సబ్‌ఇన్స్పెక్టర్ గోపి, మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, కాంగ్రెస్ డిసిసి మెంబర్ పోటుగారి భాస్కర్ ముఖ్యఅతిథులుగా పాల్గొని పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, చెక్కులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని కోరారు. యువకులు లక్ష్మీనారాయణ రెడ్డి, కమలాకర్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ మునికష్ణయ్య, బుల్లెట్ యూత్ వెంకటేష్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ మాధవీలత, సూపర్వైజర్ శారద మండల పరిధిలోని అంగన్వాడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలందరూ ఉదయం 9 గంటలకంతా కచ్చితంగా సెంటర్ ఓపెన్ చేయాలని, 9.30లకు హాజరైన పిల్లల సంఖ్యను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే మధ్యాహ్న 12 గంటలకు బాలింతలకు, గర్భిణులకు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కోరారు. సాయంత్రం 4 గంటల వరకు సెంటర్‌లోనే ఉండి హాజరు పట్టికను తెలియజేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మండలంలో ప్రతి సెంటర్ వద్ద సిబ్బంది సెల్‌నెంబర్లు గోడపైన రాయాలన్నారు. సెలవు పెట్టాలంటే స్థానిక సూపర్వైజర్‌కు అలాగే సర్పంచ్‌కి తెలియాజేయాలన్నారు. ఎటువంటి సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాలు మూసి ఉంచితే చర్యలు తీసుకుంటామన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టి తీసుకురావాలన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి కల్యాణోత్సవం

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలో గల శ్రీలక్ష్మీ నారాయణ స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. గురువారం ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవారికి అభిషేకం పూజలను చేశారు. ఈపూజలకు చిత్తూరు నగరానికి చెందిన ఉభయదారులుగా మునిలక్ష్మి, నారాయణస్వామి దంపతులు, నిరంజన్‌లు వ్యవహరించారు. అనంతరం వీరికి పట్టువస్త్రాలతో సన్మానం చేసి, స్వామివారి ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ మేనేజర్ నల్లా వెంకటేష్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

హెల్మెంట్‌తోనే రక్షణ: సీఐ



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌తోనే రక్షణ అని సిఐ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని తగ్గువారిపల్లి గ్రామ యువజన నాయకులు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ద్విచక్ర వాహదారులకు హెల్మెట్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా సిఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ల వాడుక వలన ప్రమాదంలో తలకు గాయాలు కాకుండా రక్షణ కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో తలకు గాయాలై కొందరు దీర్ఘకాలకంగా జబ్బులు భారిన పడుతున్నారని, మరికొందరు మరణిస్తున్నారని తెలిపారు. సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు యువజన నాయకులు ఉచితంగా హెల్మెట్ల అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంపిటీసీ హేమచంద్ర, వైఎస్ఆర్సిపి ప్రధానకార్యదర్శి రఘుపతి రాజు, మహేంద్ర శేఖర్‌బాబు, నాగభూషణం, వార్డుసభ్యుల పూర్ణయ్య, ఉమాశంకర్ బాబు, దినేష్, విజయ్, కార్తీక్, ఉమాపతి, హేమంత్ కుమార్, సురేష్, మహబూబ్ బాషా, దామోదర్ పాల్గొన్నారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

ప్రైవేట్ ట్రావెల్స్‌పై ప్రత్యేక నిఘా



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో తిరుపతి నుంచి హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు వెళ్లు, అక్కడనుంచి వచ్చే ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేయరాదని, వాటి నియంత్రణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని జిల్లా రవాణ శాఖ అధికారి సీతారామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎవరైనా అధిక ఛార్జీలు ప్రయాణికుల నుంచి వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల బస్సులను తనిఖీ చేస్తామని హెచ్చరించారు. అసాధారణ ఛార్జీలతో ప్రయాణికులను దోచుకున్నా, అవకతవకలకు పాల్పడినా కేసులు నమోదు చేసి, బస్సులను సీజ్ చేస్తామన్నామన్నారు. బుధవారం నుంచి అధిక బస్సు ఛార్జీలను వసూలు చేసినందుకు మూడు, ఇతర నిబంధనల అతిక్రమణ కేసులు 20 నమోదు చేశామన్నారు. పై అంశాలపై ఫిర్యాదు చేయదలచిన వారు 9966331142 వాట్స్ అప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

నేర సమాచారం

దోపిడీ కేసులో ఇద్దరికి ఏడేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 2019 జూన్‌లో చిత్తూరు నరగం చర్చి వీధిలోని బాలాజీ డెంటల్ క్లీనిక్‌లో ఇద్దుకు వ్యక్తులు రోగుల వేషాల్లో వచ్చి డాక్టర్ సుమతి ఆమె భర్తపై ఇనుప రాడ్లతో దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. కేసు నమోదు చేసుకున్న సిసిఎస్ పోలీసులు నింధితులను అదుపులోకి తీసుకొని కోర్టులు హాజరు పరిచారు. అప్పట్లో సంచలనం రేపిన ఈకేసులో తుది తీర్పు గురువారం అడిషనల్ అసిస్టెంట్ సెషెన్స్ జడ్జి వెన్నెల వెల్లడించారు. నిందితులపై నమోదు చేసిన కేసు రుజువు కావడంతో ముద్దాయిలైన గోవిందస్వామి, సుగుణలకు ఏడేళ్ళ జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారు.

వైసీపీ సీనియర్ నేత చంద్రప్ప మృతి

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని ఉనివిగానిపల్లికి చెందిన వైసిపి సీనియర్ నేత కందుకూరి చంద్రప్ప (60) గురువారం మృతిచెందారు. పార్టీ అభివృద్ధికి చంద్రప్పా ఎనలేని కషి చేశారని, ఇలాంటి కార్యకర్తను కోల్పోవటం బాధాకరమని వైసీపి మండల కన్వనర్ బాబురెడ్డి, సర్పంచ్ నేత్రవతి నాగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్ళిన చంద్రప్ప శ్రీవారి మెట్లు మార్గంలో హఠాన్మరణం చెందడం బాధాకరమని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి- వీకోట: విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఓ సచివాలయ ఉద్యోగి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రమైన వీకోటలో గురువారం జరిగింది. వీకోట పలమనేరు ప్రధాన రహదారిలోని నెర్నిపల్లి సచివాలయం సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నెర్నిపల్లి సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న మాధవి (40)ని ఎదురుగా వస్తున్న బొలోరె వాహనం ప్రమాదవశాత్తు ఢీకొంది. ఈప్రమాదంలో మాధవి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుప్పం మెడికల్ కళాశాలకు తరలించారు. ఈ మేరకు వీకోట పోలీసులకు సమాచారం అందింది.

కనకదాస క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి- రామకుప్పం : కుప్పం నియోజకవర్గపరిధిలోని రామకుప్పం మండల కేంద్రంలోని సుబ్రమణ్యస్వామి దేవాలయం వద్ద గురువారం కురుబకులస్తులు కనకదాస కేలెండర్‌ను ఆవిష్కరించారు. రామకుప్పం సింగల్ విండో చైర్మన్ వేనప్ప గౌడు, బల్ల మాజీ సర్పంచ్ గోవిందప్ప, విజలాపురం ఎంపీటీసీ వెంకట్రామ గౌడు, కెంచన బల్ల ఎంపిటిసి చలపతి, వేణు వేణుగోపాల్ తదతరులు పాల్గొన్నారు.

హరిజనకోటలో శ్మశాన వాటికకు స్థలం కేటాయింపు



ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మేజర్ గ్రామపంచాయతీలోని హరిజనకోట గ్రామంలో శ్మశానవాటికకు ప్రజాప్రతినిధులు చొరవతో స్థలం కేటాయించారు. గురువారం గ్రామశివార్లలోని ముక్కురప్పకు చెందిన 20సెంట్లు భూమిని సర్వేచేసి హద్దులు చూపి దళితవాడ గ్రామస్తులకు అప్పగించారు. గ్రామం ఏర్పడినప్పటి నుంచి స్మశాన వాటిక లేక సొంత భూముల్లోనే దహన సంస్కారాలు నిర్వహించుకునేవారు. ప్రభుత్వాలు మారుతున్న తమ సమస్యలను పట్టించుకునే వారే లేదన్నారు. వైసిపి ప్రభుత్వంతో ఈ సమస్య శాశ్వత పరిష్కారం చేసినందుకు ప్రజాప్రతినిధులకు, స్థలదాతకు గ్రామస్తులు కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ మురళి, నారాయణస్వామి, కష్ణ ప్రసాద్, ఎంఆర్పిఎస్ నేతలు వెంకటేష్, రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.